# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 196 | బుధవారం 18 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయం

- కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకున్న బీఆర్ఎస్ నేతలు
- కాంగ్రెస్ పాలనలో 2 వేల మెగావాట్ల అదనపు డిమాండ్ వచ్చినా ఒక్క నిమిషం విద్యుత్ అంతరాయం లేదు
- రైతులకు రూ. 13,600 కోట్లు రైతు భరోసా కింద జమ: ఏ రాష్ట్రంలోనూ లేని చరిత్ర!
- ఇందిరమ్మ పాలనలో ఏడాదికి రూ.70 వేల కోట్లు సంక్షేమానికిబీ భూమిలేని రైతులకు రూ.12 వేల ఆర్థిక భరోసా
- 16 నెలల్లో 56 వేల ఉద్యోగాలు- యువత కోసం రూ. 8 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభం



తెలంగాణ రాష్ట్ర గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి భారీ అవినీతికి పాల్పడి రాష్ట్ర సొమ్మును ప్రాజెక్టు పేరుతో దోపిడీ చేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం జయశంకర్ జిల్లా కొత్తపల్లి ఘోరి మండలం చెన్నాపూర్ లో ముందుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ ఎంపీ డా కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ 33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం భూపాలపల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లాలో రూ.8.70 కోట్ల విలువైన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్ల విద్యుత్ అదనపు డిమాండ్ వచ్చినా రాష్ట్రంలో ఒక్క నిమిషం అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసిన చరిత్ర రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. ఉచిత విద్యుత్ పథకాల కోసం రాష్ట్ర ప్రజల పక్షాన ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.13,992 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు.

కాళేశ్వరం పేరిట లక్ష కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము దోపిడీ చేసిన బిఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా కాళేశ్వరం బ్రహ్మాండమని చెప్తుంటే జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కుంగిపోతున్న విషయాన్ని ఫోటోలతో బయటపెట్టింది జర్నలిస్టులేనని, కాళేశ్వరం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉందని ఎన్ డి ఎస్ ఏ నివేదిక ఇచ్చిందని, చూపెట్టిన డిజైన్ కు కట్టిన దానికి పొంతన లేదన్న విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ఎస్ .ఆర్ .ఎస్. పి. అంగుళమైనా కూలిందా , శ్రీపాద ఎల్లంపల్లి కి ఏమైనా ఇబ్బంది వచ్చిందా? నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయిని ఆయన వివరించారు. ఇంజనీర్ల పని వారిని చేనియకుండా బిఆర్ఎస్ నేతలు డిజైన్ చేయడం, పనుల్లో పూర్తిగా జోక్యం చేసుకోవడంతో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు.

2 లో

## టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..



2 లో

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై మహేష్ గౌడ్ ఆరోపణలు చేయడంతో ఈ నోటీసులు పంపినట్లు తెలుస్తుంది. తనపై ఫోన్ ట్యాపింగ్ కేసులో అసత్య ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ సర్కార్, తమ చేతకాని తనాన్ని కప్పిపుచ్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చి రాద్ధాంతం చేస్తున్నారు అని మండిపడ్డారు.

## గత ప్రభుత్వమే ఏపీకి మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంది

**: మంత్రి శ్రీధర్ బాబు**



2 లో

తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గోదావరి నీటి వివాదానికి కారణం గత పాలకుల నిర్వాకమనేని ధ్వజమెత్తారు. గతంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు లాభం చేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకుందని ఆరోపించారు. ప్రస్తుత తాము గోదావరి జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడడంలో ఎక్కడి వరకైనా వెళ్ళి పోరాడేందుకు సిద్ధమని పేర్కొన్నారు.



## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాకు కాస్త సమయం ఇవ్వాలి:

**కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ రియాక్షన్..**

- బీజేపీ ఐక్యత కోసం పని చేస్తున్నా, పదవుల కోసం కాదు
- తనను లక్ష్యంగా చేసుకోవడమేంటి - పార్టీ బలోపేతం కోసం శ్రమిస్తున్నా
- వ్యక్తిగత విభేదాలు విడిచిపెట్టి కలిసి పనిచేద్దాం
- బీజేపీ 119 నియోజకవర్గాల్లో గెలవాలంటే ఐక్యత అవసరం : ఎమ్మెల్యే రాజాసింగ్

2 లో

## ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండొద్దు..

**జీ7 దేశాల ప్రకటన**




2 లో

ఇజ్రాయెల్ ఇరాన్ వివాదంపై జీ7 దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదని, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చాయి. ఇరాన్ అణు బాంబును కలిగి ఉండటానికి అనుమతించలేమని స్పష్టం చేశాయి.

## బీసీ రిజర్వేషన్లకై..

### జూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో

**ఎమ్మెల్సీ కవిత**



2 లో

- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించకపోతే ఎన్నికలు జరగనివ్వం
- తెలంగాణ బీసీల పౌరుషం ఢిల్లీ పాలకులకు చూపిస్తాం
- బీసీ బిల్లులపై కేంద్రంపై ఒత్తిడి చేయాలి
- బీసీ మహిళలపై రాజకీయాల్లో తీవ్ర అన్యాయం - ఉపకోటా అవసరం
- మూడు బీసీ బిల్లులు జాగృతి ఒత్తిడితోనే అసెంబ్లీలో ప్రవేశించాయి
- బీసీ బిల్లుపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మౌనం ఎందుకు?: ఎమ్మెల్సీ కవిత ప్రశ్న
- కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ బీసీలపై కుట్రలు చేస్తున్నాయ్: కవిత ఆరోపణ

## గోశాలల సంరక్షణ నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



2 లో

- నాలుగు కొత్త గోశాలలకు రూపకల్పన
- గోవుల సంరక్షణే ధ్యేయం: వేములవాడ, యాదగిరిగుట్టలో ఆధునిక గోశాలలు నిర్మాణం
- కోడె మొక్కుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- గోశాలల నిర్వహణపై సమగ్ర అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు
- గోవుల సంరక్షణపై ప్రభుత్వం వెనుకాడదు: నూతన విధానానికి సీఎం ఆమోదం

## కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే.. రేవంత్ ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్నారు

- ఓట్ల కోసం రైతు భరోసా నాటకం
- కేసీఆర్ నాట్లకు ఇచ్చిన రైతుబంధు - రేవంత్ ఓట్లకు ఇచ్చిన భరోసా!
- ధాన్యం కొనుగోళ్ల పేరుతో రూ.1500 కోట్లు దోపిడీ

**- పెద్ది సుదర్శన్ రెడ్డి**




2 లో

స్థానిక సంస్థల ఎన్నికలు తప్పనిసరి అయిన పరిస్థితుల్లో ఓట్ల కోసం రైతు భరోసా పేరిట నాటకానికి తెరతీశారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి బజారు రౌడీ కన్నా హీనంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతు భరోసా స్థానిక సంస్థల స్టంట్ మాత్రమేనని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎలా వచ్చేదో.. ఇప్పుడు ఎలా వస్తుందో.. రైతులు ఆలోచించుకోవాలని సూచించారు.

## నేటి మాట

మన లక్ష్యాలు, ఆలోచనలు, విలువలు మర్చిపోయినప్పుడు మాత్రమే అపజయం పాలవుతారు



జవహర్ లాల్ నెహ్రూ

## కేటీఆర్ సిగ్గుతో తలదించుకో

**: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్**




2 లో

- 650 మంది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం: టీపీసీసీ చీఫ్ ఆరోపణ
- ఫోన్ ట్యాపింగ్ కారణంగానే 2018లో కాంగ్రెస్ ఓటమి:
- హార్డ్‌డిస్క్‌ల ధ్వంసం వెనుక ప్రభాకర్ రావు, మాజీ సీఎస్ పాత్రపై తీవ్ర ఆరోపణలు
- రాజకీయ లాభాల కోసం ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: టీపీసీసీ చీఫ్ డిమాండ్

ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు.

## బనకచర్లపై ప్రాజెక్టుపై నేడు అఖిలపక్ష సమావేశం



2 లో

బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ తోపాటు బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్లమెంటు సభ్యులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖలు పంపారు.

ఏపీ ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖ వద్దకు బనకచర్ల ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపిందని, ప్రాథమిక అధ్యయనంలో, ఈ ప్రాజెక్ట్ 1980 నాటి గోదావరి జల వివాద ట్రిబ్యునల్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను ఉల్లంఘించినట్లు కనిపిస్తోందని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజల నీటి హక్కులను హరించేలా ఉందని పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకై.. జూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో :

## ఎమ్మెల్సీ కవిత

బీసీ రిజర్వేషన్లకై జూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. అన్ని బీసీ సంఘాల నాయకులను కలుపుకొని రైల్‌రోకోలో పాల్గొంటామని ఆమె పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి చేస్తామన్నారు. ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషం ఏంటో చూపిస్తాం. ఢిల్లీ పాలనకు సెగ తాకేలా రైల్ రోకో ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించనివ్వబోవం. 42 రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తుంది. బీసీ విద్యార్థులు, మహిళలు ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున కలిసిరావాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తోంది అని కవిత ప్రకటించారు.

తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఒత్తిడితోనూ అసెంబ్లీలో ప్రభుత్వం మూడు బీసీ బిల్లులు పెట్టింది. వార్డు మెంబర్, సర్పంచ్‌లు కాని అనేక కులాలు బీసీల్లో ఉన్నాయి. అసెంబ్లీ గడప తొక్కని అనేక కులాలు ఉన్నాయి. రాజకీయ అవకాశాల్లో బీసీ మహిళల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మహిళా రిజర్వేషన్లలో బీసీలకు ఉప కోటా ఉండాలి. ఇది రాజకీయ వేదిక కాదు%ౌ% ఇది మానవ హక్కులు, సామాజిక హక్కులు వేదిక. సమాజంలో 56 శాతం జనాభాకు సంబంధించి హక్కులు కోరుతుంటే అవి మానవ హక్కులు కావా..? ఇప్పుడు మాట్లాడాల్సిన సందర్భం వచ్చింది.. కాబట్టి అందరూ కలిసికట్టుగా హక్కల కోసం పోరాటం చేయాలి. సరైన సమయంలో జాగృతి మాట్లాడింది కాబట్టి అసెంబ్లీలో మూడు బిల్లులు వచ్చాయి. అదే స్ఫూర్తితో బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించేలా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని కవిత పేర్కొన్నారు.

ఢిల్లీకి బిల్లు పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు బీసీ బిల్లు గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు. రఘునందన్ రావు బీసీల కోసం ఎందుకు మాట్లాడడం లేదు..? కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని ప్రతీ ఒక్కరు రఘునందన్ రావును ప్రశ్నించాలి. కులగణన వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారీగా ప్రకటించాలి. రౌండ్ టేబుల్ సమావేశానికి రానివ్వకుండా బీసీ నాయకులను మెదక్‌లో కొంత మంది బెదిరించే ప్రయత్నం చేశారు. దీన్ని బట్టే వాళ్లు భయపడుతున్నారని అర్థమవుతోంది అని ఎమ్మెల్సీ కవిత అన్నారు

# కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే.. రేవంత్ ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్నారు

మొదటి పేజీ తరువాయి : పెద్ది సుదర్శన్ రెడ్డి

ప్రజలను అన్ని రకాలుగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతుందని పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే కాంగ్రెస్ నేతలను అడుగడుగునా నిలదీయాలని కోరారు. ఎకరాకు రూ.25 వేల బకాయిలు ఇచ్చే వరకు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ నేతలను రానివ్వద్దని సూచించారు. కేసీఆర్ నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చే వారని.. రేవంత్ రెడ్డి ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా ఇస్తున్నారని విమర్శించారు. సర్పంచుల పాత బిల్లులకు తమకు సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి విడ్డూరంగా మాట్లాడారని అన్నారు. అలా అయితే కేసీఆర్ ప్రాణాన్ని పణంగా పెట్టి తీసుకొచ్చిన తెలంగాణతో, ఆయన కట్టిన సచివాలయంతో రేవంత్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తెలంగాణ పాలకుడు కాదని అన్నారు.

ధాన్యం కొనుగోళ్ల విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పేది శుద్ధ తప్పు అని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లు విషయంలో రైతులు ఈసారి పడిన ఇబ్బందులు ఎప్పుడూ లేదని తెలిపారు. పంటల కొనుగోళ్ల పేరిట కాంగ్రెస్ కార్యకర్తలు రైతుల నుంచి దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ పేరిట రూ.1500 కోట్ల దోపిడీకి కాంగ్రెస్ పాల్పడిందని ఆరోపించారు. అణువణువునా కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. ఈ పంట కాలంలో రైతులకు ఒక్క క్వింటాలుకు కూడా బోనస్ ఇవ్వకుండా బోగస్ చేశారని అన్నారు. ధ్యానం టెండర్ల కుంభకోణంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కడుపు నిండా తినడంతో పాటు దిల్లీకి కూడా పంపారని అన్నారు. హైకోర్టులో పిల్ దాఖలు చేస్తే%ౌ% ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకుండా తప్పించుకుంటోందని మండిపడ్డారు. తప్పు చేయకపోతే ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకుండా 16 వాయిదాలు ఎందుకు తీసుకొందని ప్రశ్నించారు. రైతుల ఉసురు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తగలక తప్పదని అన్నారు.

# గోశాలల సంరక్షణ నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



తెలంగాణ రాష్ట్రంలో గోవుల సంరక్షణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 17న సాయంత్రం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన చేయాలని అభిప్రాయపడ్డారు. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని.. స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృత్యువాత పడుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సూచించారు. ప్రముఖ దేవస్థానాల ఆధ్వర్యంలో కోడె మొక్కులు చెల్లించే వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ విశ్వ విద్యాలయం సమీపంలో విశాల ప్రదేశాల్లో మొదట గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

ఇక, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో సమర్పించే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల నిర్మాణం ఉండాలని తెలిపారు. అలాగే, గోవుల సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా వెనుకాడదని స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సీఎంకు అందజేశారు. కాగా, వివిధ రాష్ట్రాల్లోని గోశాల విధానాలను అధ్యయనం చేయడానికి పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఎండోమెంట్స్ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావులతో కూడిన ముగ్గురు అధికారులతో కూడిన కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# ఆ విషయంలో ఎక్కడికైనా, ఎప్పుడైనా రావడానికి సిద్ధం!

తెలంగాణ బీజేపీలో అంతర్గత పోరు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే రాజా సింగ్ "సీనియర్ నాయకుడు" అని, తనను "సామాన్య కార్యకర్తను" అని పేర్కొనడమే కాకుండా, రాజా సింగ్ చెప్పినట్లు తాము పాటిస్తామని రాష్ట్ర కమలం పార్టీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతుంది. దీంతో కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై గోషామహల్ శాసన సభ్యులు రాజాసింగ్ స్పందించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత విభేదాలను విడిచి పెట్టి, ఐక్యంగా లక్ష్య సాధన కోసం పని చేద్దామని కోరారు. మీరు ఎప్పుడు కలిస్తానని చెప్పిన అప్పుడు వచ్చి కలుస్తానన్నారు. పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుండాలని, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది నా ఉద్దేశ్యం.. వ్యక్తిగత లబ్ధి, పదవుల కోసం తాను ఎప్పుడూ పని చేయలేదని రాజాసింగ్ వెల్లడించారు.

అయితే, పార్టీని బలోపేతం చేయడం కోసం అంకితభావంతో పని చేశాను అని ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. తెలంగాణలోని మొత్తం 119 నియోజకవర్గాలలో బీజేపీ విజయం సాధించడంపై దృష్టి పెట్టడానికి బదులుగా, పార్టీకి నిస్వార్థ సేవ చేసినప్పటికీ, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకుని, అడ్డంకులు సృష్టించడం జరుగుతోంది అని పేర్కొన్నారు. ఒక పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభం?.. ఇది పార్టీకి ఏమైనా ఉపయోగపడుతుందా? అని ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డాను.. ఈ రోజు కూడా నా కోసం కాకుండా, పార్టీ ఐక్యత కోసమే పని చేస్తున్నాను, లక్షలాది మంది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవడం కోసం మాట్లాడుతున్నాను అని చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాను.. కొంచెం సమయం కేటాయించండి.. వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను పరిష్కరించుకుందాం అన్నారు. కిషన్ రెడ్డి ఎక్కడికి, ఎప్పుడు అనేది నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. తాను పార్టీని విభజించడానికి కాదు– ఐక్యంగా ఉండటానికి ఇక్కడ ఉన్నాను అని ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పుకొచ్చారు.

# అక్టోబరు 2 నుంచి 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం: సీఎం చంద్రబాబు



రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్ఠ పరిచేలా రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తొలిదశలో రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయటంతో పాటు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ఈ ఏడాది అక్టోబర్ 2 కల్లా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరంతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా అరికట్టాలని సీఎం స్పష్టం చేశారు. 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్–రీయూజ్–రీసైకిల్ సెంటర్ల ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబరిచే వారికి 'స్వచ్ఛత' అవార్డులు ఇవ్వనున్నట్లు సీఎం ప్రకటించారు.

అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'సర్క్యులర్ ఎకానమీ'పై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సీఎం ఆదేశించారు. 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుపై 'మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలను పరిశీలించారు.

# కేటీఆర్ సిగ్గుతో తలదించుకో: మహేష్ కుమార్..

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు.

ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టుబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.

తమ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండొద్దు..

## జీ7 దేశాల ప్రకటన

మొదటి పేజీ తరువాయి




ఈ మేరకు కూటమిలోని దేశాలు కెనడా లోని కననాస్కిస్‌లో జరుగుతున్న సమ్మిట్‌లో భాగంగా సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశాయి. 'పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వానికి జీ7 కట్టుబడి ఉంది. తనను తాను రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది. ఇజ్రాయెల్ భద్రతకు మద్దతు తెలుపుతున్నాం. ప్రాంతీయ అస్థిరతకు ఇరాన్ ప్రధాన కారణం. ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండొద్దు. దానిని ఎప్పటికీ అనుమతించబోము' అని తెలిపాయి. పశ్చిమాసియాలో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆశిస్తున్నట్టు వెల్లడించాయి.

ఉక్రెయిన్ కు సైనిక సాయం

జీ7 శిఖరాగ్ర సదస్సులో భాగంగా కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఉక్రెయిన్‌కు 2 బిలియన్ డాలర్ల సైనిక సహాయాన్ని ప్రకటించారు. ఉక్రెయిన్ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి అధునాతన డ్రోన్‌లు, హెలికాప్టర్లు, ఇతర సైనిక పరికరాలు ఈ ప్యాకేజీలో ఉన్నాయి. ఉక్రెయిన్ కు పూర్తి మద్దతు తెలుపుతున్నట్టు కార్నీ వెల్లడించారు. వివాదాన్ని ముగించడానికి రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి పెంచే ప్రయత్నాలలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..

ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా తమపై, తమ పార్టీ నేతలపై ఇంతటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బేషరతుగా మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అయితే, టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్ చేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడం దారుణమైన చర్య.. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రాజకీయాల్లో బీఆర్ఎస్ నేతలే ఉండాలనే దురుద్దేశంతో ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని చెప్పుకొచ్చారు. గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ ట్యాపింగే కారణమని ఆరోపించారు. ఈరోజు వాస్తవాలు బయటకు వచ్చాయి.. చట్టానికి వ్యతిరేకంగా అనేక మంది ఫోన్లను ట్యాప్ చేశారని మహేష్ గౌడ్ తెలిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మయం

మొదటి పేజీ తరువాయి : ఉప ముఖ్యమంత్రి

కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు అని ఎన్నికల ముందు బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారని, 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడింది.. బిఆర్ఎస్ నేతల పాలన కాలం 2023 మార్చి తో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్లు డిమాండ్ అధికంగా వచ్చింది ఐనా ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా రాష్ట్ర ప్రజలకు సేవ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వామ్యాన్ని స్పష్టం చేశారు. ఈ విజయం సాధించిన లైన్మెన్ నుంచి సిఎండి వరకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ పథకానికి ఇప్పటివరకు రూ. 16 వేల కోట్లు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించిందని, రాష్ట్రంలో 50 వేల కుటుంబాలకు 200 యూనిట్ల, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం మొత్తంగా ఉచిత విద్యుత్ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన ప్రతి సంవత్సరం రూ. 13,992 కోట్ల రూపాయలు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ

ఈ రాష్ట్రంలో సంక్షేమాన్ని వెనుకబడనివ్వం అభివృద్ధిని ఆగనివ్వమని ఆయన ఖరాఖండిగా తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇల్లు, ఆదాయం లేకుండా ఇబ్బంది పడొద్దు అనేదే ప్రజా ప్రభుత్వం ఆలోచన అని,గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు ప్రతి రూపాయిని దోచుకున్నారు, కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదు, జీవన ప్రమాణాలు పెరగలేదు అందుకే రాష్ట్ర ప్రజలు 2023లో పరిస్థితిని అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ప్రజల పక్షాన కాదు పాలకుల పక్షాన నిలబడాలని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని, కానీ మేము ప్రతిరోజు 18 గంటల పాటు ప్రజల కోసమే పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రైతు భరోసా కింద రూ. 13,600 కోట్లు జమ చేశాం, సోమవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ నుంచి రైతాంగానికి రూ. 1.49 కోట్లు 39 వేల ఎకరాల రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమచేశామని తెలిపారు. మొత్తం తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర ఈ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదని పేర్కొన్నారు.

రైతుల సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.70 వేల కోట్లు ఖర్చు చేస్తుందని, ఐదు సంవత్సరాల కాలంలో రూ. 3.50 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నామని ధైర్యంగా చెప్పడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. కేవలం భూమి ఉన్న రైతులకే కాదు భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ. 12 వేలు జమ చేస్తున్నామని, రాష్ట్రంలో కోటి కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ పెద్ద ఎత్తున జరుగుతుందని, సన్న బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.13,525 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ నేతలు పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇల్లు రూ.22,500 కోట్లతో నిర్మిస్తున్నామని తెలిపారు.

అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, మరో 30 వేలు ఉద్యోగాలు ఇచ్చే ప్రక్రియ ప్రాసెస్ లో ఉన్నాయని, ఉద్యోగాలు రాని యువత కోసం రూ. ఎనిమిది వేల కోట్లతో ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం తీసుకు వచ్చామని అన్నారు. 10 సంవత్సరాలు బీఆర్ఎస్ నేతలు డ్వాక్రా సంఘ సభ్యుల గురించి మర్చిపోయారని, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మొదటి సంవత్సరం రూ. 21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు స్వయం సహాయక సంఘ సభ్యులకు ఇస్తామని అన్నారు. పేదలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు ఎవరి అంచనాలకు అందని రీతిలో మొదటి దశలో 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి రూ. 11,500 కోట్లు మంజూరు చేసామన్నారు. సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం 40% డైట్ చార్జీలు 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. సంక్షేమం, వ్యవసాయం, ఉపాధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దావోస్ లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకొని వచ్చారని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ రాష్ట్రం పోటీ పడుతుందని తెలిపారు.

# బనకచర్లపై ప్రాజెక్టుపై నేడు అఖిలపక్ష సమావేశం



బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ తోపాటు బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్లమెంటు సభ్యులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖలు పంపారు.

ఏపీ ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖ వద్దకు బనకచర్ల ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపిందని, ప్రాథమిక అధ్యయనంలో, ఈ ప్రాజెక్ట్ 1980 నాటి గోదావరి జల వివాద ట్రిబ్యునల్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను ఉల్లంఘించినట్లు కనిపిస్తోందని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజల నీటి హక్కులను హరించేలా ఉందని పేర్కొన్నారు.

దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ.. ఈ ఏడాది జనవరి 22న కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్టు తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర జలశక్తి శాఖ తమకు ఏపీ నుంచి ఎలాంటి డీపీఆర్ అందలేదని పేర్కొందన్నారు. ఇదే అంశంపై తాను సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను కలిశామని తెలిపారు.

ఆ తర్వాత కూడా పలుమార్లు లేఖలు రాసినట్టు తెలిపారు. ఏపీ జలశక్తి శాఖకు ప్రతిపాదనలు పంపినందున దీనిని అడ్డుకొనేందుకు ఎలా ముందుకెళ్లాలనే విషయం చర్చించేందుకు రావాలని అన్ని పార్టీలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ని కూడా ఆహ్వానించామని వివరించారు.

## మలేరియా, డెంగ్యూ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం సమీక్ష సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు నిర్వహించారు. గత సంవత్సరం మలేరియా డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా నమోదైన గ్రామాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో ఫీవర్ సర్వే, ఆంటీ లార్వా స్ప్రే, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నీటి నిలువలపై మూతలు పెట్టడం, నీటి గుంటలలో ఆయిల్ బాల్ వేయడం లాంటి చర్యలతో మలేరియా డెంగు వ్యాధులపై నిరంతర నిఘా పెట్టాలని, జిల్లాలో ఏ గ్రామంలోనైనా మలేరియా, డెంగు వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే లార్వాలను తొలగించడం, ఆంటీ లర్వస్ప్రే చేయడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం లాంటి చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత నియంత్రణ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రకాంత్ తల్లి ఆరోగ్యం, పోషకాహార జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, సంపత్ ,ఏ ఎం ఓ దుర్గారావు , సురేష్ బాబు ,సబ్ యూనిట్ ఆఫీసర్స్ డిఇఓ సతీష్ పాల్గొన్నారు.

## గ్రామ సొసైటీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి



### జూన్ 22న జరిగే జి.ఎం.పి.ఎస్ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

### జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్

మహబూబాబాద్ టౌన్ ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): గొర్రెలు మేకలు పెంపకం దార్ల సహకార సంఘం (సొసైటీ) ఎన్నికలు వెంటనే నిర్వహించాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రోజు మహబూబాబాద్ పట్టణంలోని అనంతరం లో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సొసైటీ సమావేశం సొసైటీ అధ్యక్షులు కోడి మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ, గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామ సొసైటీలు కొంటుపడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గడువు దాటి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా గ్రామ సొసైటీ ఎన్నికల నిర్వహించడం పై ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని వెంటనే శ్రద్ధ చూపి సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని, సరైన నిధులు కేటాయించి పశువులకు మందులు, దాన, నట్టల మందులు అందేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గొర్ల కాపర్లకు 3000 రూపాయల వృత్తిదారుల పెన్షన్ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు. నిరుద్యోగుల గా ఉన్న గొల్ల కురుమ యువకులకు ప్రభుత్వం 50% సబ్సిడీతో గొర్రెల ఫామ్స్ ఏర్పాటు చేయుటకు 30 లక్షల రూపాయల రుణాలు ఇచ్చి ఫామ్స్ ఏర్పాటు చేసేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా 3వ మహాసభలను మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఎస్ఎస్పిఎల్ కళ్యాణమండపంలో జూన్ 22వ తేదీ ఆదివారం రోజున జరుగుతున్నాయి. ఈ మహాసభలకు రాష్ట్ర జిల్లా నాయకులు ప్రొఫెసర్లు, మేధావులు వచ్చి తగు సలహాలు సూచనలు ఇస్తారు. కావున అన్ని గ్రామాల నుండి గొల్ల కురుమలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గంద్రకోటి కుమార్, టౌన్ కార్యదర్శి మానక సురేందర్, కోడి శ్రీను, బత్తుల అంజయ్య, మనక శ్రీను, పంతంగి మహేష్, బత్తుల యకబ్రం,ేక.ఉపేందర్, వెంకన్న, గుళ్ల రాంచంద్రు, రామన్న, చెల్లి శ్రీను, కొంపెల్లి లింగయ్య , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టోన్ క్రషర్లను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి



ములుగు జిల్లా ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): ములుగు జిల్లాలోని స్టోన్ క్రషర్లను డిఎస్పి ఎన్ రవీందర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు మండలం మహమ్మద్ గౌస్ పల్లి లోని సహ్యాద్రి స్టోన్ క్రషర్, వాసుదేవ స్టోన్ క్రషర్ లో పేలుడు పదార్థాలు భద్రపరచు గది, అక్కడ ఉన్న స్టాకును అదేవిధంగా క్రషర్ కు సంబంధించిన అనుమతి పత్రాలు, పేలుడు పదార్థాల అనుమతి పత్రాలను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు సిఐ డి సురేష్, ములుగు ఎస్సై వెంకటేశ్వర రావులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం




ములుగు జిల్లా ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): ములుగు మండలం జంగాలపల్లి సెక్టార్ పరిధిలోని జంగాలపల్లి మూడవ సెంటర్ అంగన్వాడీలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సెంటర్లోని పిల్లలందరికీ సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. కార్యక్రమంలో రమాదేవి తల్లులకు అంగన్వాడీ పిల్లలకు నిర్వహించే కార్యక్రమాలు, భోజన పద్ధతులను వివరించడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఈ వసంత ,హెల్పర్ పి ప్రియాంక, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## గనుల భద్రతపై ఇంటరాక్టివ్ సెషన్‌కు సన్నాహాలు

### డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ బృందం పర్యటన

భద్రాద్రి కొత్తగూడెం ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో గనుల భద్రతపై అవగాహన కల్పించేందుకు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్) టి.ఆర్. కన్నన్ గారు నేతృత్వంలోని బృందం తేదీ 19.06.2025 న ఇల్లందు క్లబ్ లో నిర్వహించనున్న ఇంటరాక్టివ్ సెషన్‌కు సంబంధించి మంగళవారం రోజు న ఇల్లందు బంగ్లాలు సందర్శించారు. ఈ సందర్భంగా టి.ఆర్. కన్నన్ కి సింగరేణి డైరెక్టర్ (ఈ & ఎం) డి. సత్యనారాయణ రావు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం, గనుల్లో భద్రతా పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించడమే కాకుండా సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. సెషన్ ద్వారా భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఉందని తెలిపారు. ఈ పర్యటనలో ఆనంద్ వేల్, డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్), అశోక్ కుమార్, డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), ఎస్ఓటు డిప్యూటీ డైరెక్టర్ జనరల్, సనత్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), దిలీప్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (మెకానికల్), కమలేష్ కుమార్ వర్మ, డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), డైరెక్టర్ (ఈ ఎం) డి. సత్యనారాయణ రావు , జిఎం కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు ,జిఎం ఇల్లందు ఏరియా వి. కృష్ణయ్య, జిఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు ,జిఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కేజీ తివారి, జిఎం (ఈ & ఎం) సెంట్రల్ వర్క్‌షాప్ ఎన్. దామోదర్ రావు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరరావు , డీజీఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డీవైపిఎం గోవర్ధన్ హరీష్ ,వెల్ఫేర్ ఆఫీసర్ జీకేఓసి సయ్యద్ ఖలీల్ అహ్మద్,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యు. అభిలాష్ ,ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జరిగిన రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలకు గురైన ప్రాంతాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలసి ఆయన మాట్లాడుతూ, ఈ నెలాఖరులోగా రహదారుల, గుంతలు పూర్తిగా పూడ్చాల్సిందిగా సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రమాదాల సమయంలో తక్షణ చికిత్స కోసం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించాల్సిందిగా డీఎంహెచ్‌వోను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ శాఖలు సంఘటితంగా పని చేసి ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో అధ్యయనం చేయాలని సూచించారు. సమీప ఆసుపత్రులు, రహదారులను గుర్తించి ప్రాణాపాయం మినహాయించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్‌లు, ట్రామా కేర్ కేంద్రాలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రామవరం ట్రామా కేర్ కేంద్రం నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో సిపిఆర్ మానిక్యూర్ కిట్లు అందుబాటులో ఉంచాలని, సిబ్బందికి సిపిఆర్ శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రయాణదారుల భద్రతకు సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు, జీబ్రా లైన్లు, స్టాప్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి చెట్లు తొలగించాలని, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పెద్ద బజార్, చిన్న బజార్ ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రహదారి భద్రతపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కార్పొరేట్ విద్య వ్యవస్థలో అధిక ఫీజులను నియంత్రించాలి

### సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య సిద్దు నాయక్ (సమ్మలాల్)



ప్రైవేటు కార్పొరేటు పాఠశాల కళాశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సేవాలాల్ సేన డిమాండ్ చేస్తుంది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భూక్య సిద్దు నాయక్ (సములాల్) మాట్లాడుతూ వరంగల్ హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలో ఏలాంటి సరైన వసతులు లేకుండా పాఠశాలలు కళాశాలలో నిర్వహిస్తున్న యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పుస్తకాల పేరుతో తల్లిదండ్రుల నుండి అధిక దోపిడీ చేస్తున్న పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలలో 25%శాతం ఉచిత విద్య ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం

# ఏపీలోని ఆ ప్రాంతాల్లో కొత్త రూల్స్..

## అక్టోబర్ 2 నాటికి అస్సలు కనిపించకూడదన్న సీఎం



రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించిన తుది పాలసీని తీసుకురావాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. అంతేకాకుండా, మొదటి దశలో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాలను వాడాలని సూచించారు.

సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సర్క్యులర్ ఎకానమీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీ నాటికి విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమహేంద్రవరం సహా 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని అధికారులకు చంద్రబాబు స్పష్టం చేశారు. . 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. వ్యర్థాల నిర్వహణలో బాగా పనిచేసిన వారికి 'స్వచ్ఛత' అవార్డులు ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని చంద్రబాబు ఆదేశించారు. 90 రోజుల్లో రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై ఒక ప్రణాళికను ఇవ్వాలని చంద్రబాబు సూచించారు.. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరులను మళ్లీ ఉపయోగించడం గురించి ప్రధానంగా చర్చించారు. సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేయడానికి మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ప్రతిపాదనలను చంద్రబాబు పరిశీలించారు.

యంగ్ ప్రొఫెషనల్స్ నియామకం

మరోవైపు స్వర్ణాంధ్ర విజన్ 2047ను పక్కాగా అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయడానికి నిపుణులను నియమించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో నియోజకవర్గానికి ఒకరు చొప్పున 175 నియోజకవర్గాలకు యంగ్ ప్రొఫెషనల్స్‌ని నియమించడానికి ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంటే, ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక నిపుణుడు ఉంటారు. వీరు ఆ నియోజకవర్గం అభివృద్ధికి సహాయం చేస్తారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 అమలు కోసం పనిచేస్తారు. ఇందుకోసం ఇప్పటికే నియామక ప్రక్రియ నడుస్తోంది.

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు సహకారం



నందికొట్కూరు ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసుకున్న రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు నాబార్డు నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని నంద్యాల జిల్లా నాబార్డు ఏజీఎం కార్తీక్ తెలిపారు. మండలంలోని అల్లూరు గ్రామంలో మంగళవారం రైతులు ఏర్పాటు చేసిన అవని రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని(ఎఫపీఓ) పరిశీలించారు. రైతులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏజీఎం మాట్లాడుతూ రైతులు సంఘటితంగా ఇన్‌పుట్ అలాగే అవుట్‌పుట్ వ్యాపారాలు హోల్ సేల్‌గా నిర్వహించుకోవాలని సూచించారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, అనిమల్ హస్బెండరీ అన్ని ప్రభుత్వ డిపార్టుమెంట్ స్కీములను అందుబాటులోకి వచ్చేలా సంఘం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, సీఈవోలు కృషి చేయాలని సూచించారు. ఎఫ్‌పీవో అభివృద్ధి కోసం నాబార్డు అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని రైతులకు తెలిపారు. ఇదే సందర్భంలో పీఏసీఎస్ సెక్రటరీ అశోక్ మాట్లాడుతూ త్వరలో రైతులకు ఎరువులు, పురుగు మందులు అందుబాటు లోకి తెస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో డైరెక్టర్ బి. జయమ్మ, లక్ష్మీనారాయణరెడ్డి, నారాయణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ ఉద్యోగులకు శుభవార్త




అమరావతి ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బోర్డు ఉద్యోగులందరికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఈహెచ్‌ఎస్ కింద వైద్య సేవలు కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగులకు ఇకపై కూడా ఈహెచ్‌ఎస్ వర్తింపజేయాలని బోర్డు సీఈవో పంపిన ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఇండస్ట్రీస్, కామర్స్ విభాగ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఆదేశాల్లో తెలిపారు.

# రాజధాని మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు: అర్చన



గుంటూరు ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): రాజధాని మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మజుందర్ అర్చన అన్నారు. మంగళగిరిలోని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయంలో ఆమె మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అర్చన మాట్లాడుతూ... మహిళల వ్యక్తిత్వంపై ఎవరు వ్యాఖ్యానించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మాటలు అనేసి క్షమాపణలు చెబితే సరిపోదన్నారు. బుధవారం ఈ అంశంపై జిల్లా ఎస్పీతో మాట్లాడనున్నట్టు చెప్పారు. మహిళలు కూడు, గూడు లేకపోయినా జీవిస్తారు కానీ, వ్యక్తిత్వంపై దెబ్బకొడితే సహించరని పేర్కొన్నారు. బాధిత మహిళలకు జాతీయ మహిళా కమిషన్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి



ఏపీ ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): కేంద్రంలో ఎన్డీయే కూటమి, రాష్ట్రంలో ఎన్డీయే కూటమికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని, తద్వారా రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. దీని అర్థమే డ బుల్ ఇంజన్ సర్కార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కడియం మండలంలో రూ.4.56 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరితో కలిసి శ్రీకారం చుట్టారు. మాధవరాయుడుపాలెంలో సర్పంచ్ అన్నందేవుల చంటి, దామిరెడ్డిపల్లిలో సర్పంచ్ ముద్రగడ సత్యస్వరూప, ఉపసర్పంచ్ ముద్రగడ జమీ, వీరవరంలో సర్పంచ్ బత్తుల నళినిజయంతిరాము, కడియపులంకలో సర్పంచ్-ఇన్‌చార్జి పాటంశె ట్టి రాంజీ అధ్యక్షతన ఈ కార్యక్రమాలు జరిగాయి. కమ్యూనిటీహాళ్లు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకు స్థాపన, సచివాలయం భవనం, రైతు సేవాకేం ద్రానికి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భం గా ఆయా కార్యక్రమాల్లో ఎంపీ పురందేశ్వరి మా ట్లాడారు. గత ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగక పోగా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని ఆరోపించారు. కేంద్రం సహాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి , సంక్షేమం దిశగా ముందుకు తీసుకెళ్లగలుగుతున్నామన్నారు. అమరావతి అభి వృద్ధికి ప్రపంచ బ్యాంక్ మాధ్యమంగా కేంద్రం రూ.15వేల కోట్లు, హడ్కో మాధ్యమంగా రూ.11 వేల కోట్లు ఇస్తుందన్నారు. ఎన్నికల తరువాత రూ.12,500 కోట్లు పోలవరం నిర్మాణానికి ఇచ్చిం దన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులను రాష్ట్రం అం దిపుచ్చుకోవడం ద్వారా అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కేంద్రం సాయంతో కూటమి ప్రభుత్వం ఓ వైపు సంక్షేమ, మరో వైపు అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే గోరం ట్ల అన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, మార్గాని సత్యనారాయణ, వెలుగుబంటి వెంకటాచలం, ప్రత్తిపాటి రామారావుచౌదరి, వెలుగుబంటి నాని, బోడపాటి గోపి, ఆకుల శ్రీధర్, మార్ని వాసుదేవరావు, గట్టి సుబ్బారావు, చెల్లుబోయిన శ్రీను, బొర్సు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

రూ.6.83 కోట్ల అభివృద్ధి పనులు

రాజమహేంద్రవరం రూరల్ మండలంలో రూ.6.83 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే గోరంట్ల చేతు ల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయి. శాటిలైట్‌సిటీ డీ-బ్లాక్, హుకుంపేట డి-బ్లాక్‌లో కమ్యూనిటీ హాలు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి, బొమ్మూరులో వివేకానంద చారిటబుల్ హాస్పిటల్‌లో నూతన ఆరోగ్య కేంద్రం, మురళీకొండ, మధురానగర్‌లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాల్లో మార్ని వాసు, మత్యేటి ప్రసాద్, దుద్దుపూడి రామకృష్ణ, కామిని ప్రసాద్, పెండ్యాల రామకృష్ణ, దుద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ, ఎంఎస్ఆర్ శ్రీను, దారా అన్నవరం, బీమరశె ట్టి రమేష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: డీపీవో

నంద్యాల రూరల్ ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): రాష్ట్రంలో జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి లలితాబాయి సూచించారు. పట్టణలోని డీపీవో కార్యాలయంలో మంగళవారం ఆమె డీపీవోగా బాధ్యతలు స్వీకరించారు. సిబ్బందితో పరిచయ కార్యక్రమం అనంతరం డీపీవో మాట్లాడారు.



గ్రామ పంచాయతీల పురోగాభివృద్ధికి, ఆర్థిక వనరుల సృష్టికి చక్కటి మార్గదర్శకం చేస్తామని అన్నారు. వర్షాకాలంలో పారిశుధ్య చర్చలకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. తాగునీటి ట్యాంక్‌ల శుభ్రత, ప్రజారోగ్య సంరక్షణ కోసం ఎప్పటికప్పుడు సిబ్బంది సూచనలు చేస్తామన్నారు. డీఎల్‌డీవో శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహానందిలో పూజలు

మహానంది: మహానంది క్షేత్రంలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి లలితాబాయి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ముఖద్వారం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి కలువ భాస్కర్ ఆధ్వర్యంలో అర్చకుడు స్వాగతం పలికారు. ప్రధాన ఆలయాల్లో మహానందీశ్వరుడికి, కామేశ్వరీదేవి అమ్మవార్లకు అభిషేకార్చన పూజలు చేశారు. అనంతరం అలంకార మంటపంలో వీరిని వేదపండితులు ఆశీర్వదించారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య శాలువాతో సన్మానించి, స్వామి వారి మెమెంటో, ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఈవోఆర్డీ నాగేంద్రుడు ఉన్నారు.

# మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టు అదనపు పనులకు ప్రభుత్వం అనుమతి



మచిలీపట్నం ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కృష్ణా జిల్లా మచిలీపట్నం వద్ద గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. గ్రీన్ ఫీల్డ్ పోర్టు ప్రమాణాలకు అనుగుణంగా అదనపు పనుల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈపీసీ కమిటీ సిఫార్సు చేసిన విధంగా రూ.213.66 కోట్ల అదనపు పనులను నిర్వహించడానికి ఏపీ మారిటైమ్ బోర్డుకు అనుమతించింది. ఈమేరకు మౌలిక సదుపాయాలు పెట్టుబడి శాఖ కార్యదర్శి వై.యువరాజ్ ఆదేశాలు జారీ చేశారు.

గ్రీన్ ఫీల్డ్ పోర్టులో భాగంగా పలు నిర్మాణాలు చేపట్టాలని మారిటైమ్ బోర్డు సీఈవో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటిపై ఐఐటీ మద్రాస్ ద్వారా పరిశీలన జరిపిన ప్రభుత్వం వారి సిఫార్సుల మేరకు అదనపు పనులు చేపట్టేందుకు అనుమతిస్తూ ఆదేశాలిచ్చింది. పోర్టులో ఎరువుల స్టాక్ యార్డ్, బొగ్గు స్టాక్ యార్డ్, గ్రానైట్ స్టాక్ యార్డ్, ఎడిబుల్ ఆయిల్, ఇతర వస్తువులు, కంటైనర్ స్టాక్ యార్డ్, ట్రాన్సిట్ షెడ్, రైలు, రోడ్డు నెట్‌వర్క్‌లలో అదనపు పనులు చేపట్టేందుకు వీలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని మారిటైమ్ బోర్డు సీఈవోకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## వైకాపా ఉనికి ప్రమాదంలో పడింది: భాజపా ఎమ్మెల్యే నల్లమిల్లి

విజయవాడ ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలతో వైకాపా ఉనికి ప్రమాదంలో పడిందని భాజపా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. వైకాపాకి భవిష్యత్తు ఉంటుందా లేదా అనే భయంతోనే ఆ పార్టీనేతలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

గత ప్రభుత్వంలో అమ్మఒడి పథకం 42 లక్షల మందికి ఇస్తే ఇవాళ తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మందికి లబ్ది చేకూర్చారని గుర్తు చేశారు. గతంలో ఈ పథకానికి కేవలం రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తే.. ఇవాళ రూ.10వేల కోట్లు ప్రభుత్వం లబ్దిదారులకు ఇస్తుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం... జోడెద్దుల బండిలా రాష్ట్రంలో పాలన సాగుతోందని చెప్పారు. గత వైకాపా ప్రభుత్వంలో నవరత్నాలను అమలుచేయడంలో విఫలమయ్యారని.. ప్రధానంగా రోడ్ల పరిస్థితిపై ఆనాటి పాలకులను ప్రజలు ప్రశ్నించారని రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు.

## రోస్టర్ రిజిస్టర్ తనిఖీ చేసిన ఎస్సీ ఉద్యోగుల చీఫ్ లైసన్ ఆఫీసర్, సంక్షేమ సంఘ బృందం



భద్రాద్రి కొత్తగూడెం ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని ఎస్సి, ఎస్టి లైసన్ సెల్ నందు మంగళవారం రోజు న సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించి 'రూల్ ఆఫ్ రిజర్వేషన్' ప్రకారం నిర్వహించబడుతున్న రోస్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సి ఉద్యోగుల చీఫ్ లైసన్ ఆఫీసర్ మరియు మణుగూరు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ , ఎస్సి అసోసియేషన్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థలో అమలవుతున్న రోస్టర్ విధానాన్ని సమీక్షించి, ఎస్సి ఉద్యోగులకు కేటాయించిన పదవులను వారితోనే భర్తీ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే, పదోన్నతులలో ఎస్సి ఉద్యోగులకు న్యాయం జరిగేలా ఉండాలని కొన్ని కీలక సూచనలు చేశారు. అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన దుర్గం రామచందర్ , భవిష్యత్తులో మరింత పారదర్శకతతో అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కవితా నాయుడు – జీఎం (పర్సనల్) ఐఆర్ , పిఎం, డాక్టర్ ఈ. రాజేశ్వర్ – ప్రెసిడెంట్, ఎస్సి సంక్షేమ సంఘం,ఎం. వెంకటేశ్వర రావు – వైస్ ప్రెసిడెంట్, అంతోటి నాగేశ్వరరావు – జనరల్ సెక్రటరీ, జి. మాలకొండయ్య – కార్పొరేట్ ఎస్సి లైసన్ ఆఫీసర్, జి. రాజేంద్ర ప్రసాద్ – ఏజీఎం (పర్సనల్), పిఎం వింగ్, కే. అజయ్ కుమార్ – డిజిఎం (పర్సనల్), ఐఆర్ వింగ్ ,సి.వి.ఎస్. మూర్తి – పర్సనల్ మేనేజర్ లైసన్ సెల్ ఇంచార్జ్ , కమిటీ సభ్యులు – పి. అంకుష్, బి. విజయేందర్, సిహెచ్. నాగరాజు, ఎం. రవి కుమార్ తదితరులు. ఈ కార్యక్రమంలో పిఎం వింగ్ సిబ్బంది పాల్గొని రోస్టర్ అమలు విధానంపై చర్చించారు.

## అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి చేస్తాం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): పాత పాల్వంచ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమం మంగళవారం నాడు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై, అంగన్వాడీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు వంటివి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ –అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నాం. విద్యుదీకరణ, త్రాగునీటి సరఫరా, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఇప్పటికే అనేక కేంద్రాల్లో కల్పించబడాయి. చిన్నారుల ఆరోగ్యం, ఆహారం, విద్య, ఆటపాటలు అన్నింటిని సమగ్రంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం, అని తెలిపారు. అలాగే, అంగన్వాడీ కేంద్రాల్లో అనుభవజ్ఞులైన టీచర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామనీ, వారు చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధికి అనుగుణంగా తరగతులు నిర్వహిస్తున్నారని వివరించారు. తల్లిదండ్రులు ఖరీదైన ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించి ఆర్థిక భారాన్ని మోసుకోనక్కర్లేదు. అంగన్వాడీ కేంద్రాల్లోనే అన్ని ఆధునిక వసతులతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉంది. చిన్నారులను మొదట అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చి, అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. ఇదే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుంది," అని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్,మహిళా, శిశు, వయోవృద్ధులు మరియు దివ్యాంగుల శాఖ అధికారి స్వర్ణలత, ఐసిడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, సీడీపీఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్ కోసం ఎన్నోసార్లు తిరిగినా మాకు ఇంతవరకు పింఛన్ రాలేదు

### పింఛన్ మంజూరు చేయాలని ఆవేదన



కొమరం భీం ఆసిఫాబాద్ ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): కెరామెరి మండలంలోని లక్మాపూర్ గ్రామానికి చెందిన పవార్ ఇస్లావత్ శ్రీకాంత్ శారీరక వైకల్యంతో జన్మించినప్పటికీ కుటుంబ పోషణ కోసం ఎదురయ్యే కష్టాలను భరిస్తూ జీవనం సాగిస్తున్నారు శ్రీకాంత్ పరిస్థితి చూస్తే మానవత్వం గుండెల్లో కదిలించిన మానదు చిన్న నాటి నుండి అంగవైకల్యం తో భాదపడుతున్నాడు శ్రీకాంత్ తండ్రి బ్రతుకుతెరువు కోసం విదేశాలకు వెళ్లి 7 సంవత్సరాల పని చేశాడు తిరిగి ఇంటికి వుంచి కూలీ పనులు చేస్తున్నారు తల్లి బంటరిగా కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుంది చెరకు తోటల్లో కూలీగా పనిచేస్తూ కొడుకును పోషిస్తుంది తాను ప్రభుత్వ సంక్షేమ పింఛన్ కొసం ఎన్నోసార్లు అర్హతను నిరూపించుకునేందుకు ప్రయత్నించినా ఇప్పటికీ ఫలితం రాలేదని సంబంధిత అధికారుల చూట్టూ తిరిగుతున్నా ఫించన్ మంజూరు కావడం లేదని తల్లి కూలీ పని చూస్తూ భోజనం పెట్టడానికి ఇష్టపడుతుందనీ ప్రభుత్వం నుండి పెన్షన్ వేస్తే తల్లి పై ఒత్తిడి తగ్గిస్తుందని శ్రీకాంత్ ఆవేదనతో తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పింఛన్ మంజూరు చేయాలని అధికారులను కోరారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక



ములుగు జిల్లా ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): పారదర్శకంగా, పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం వాజేడు రైతు వైదిక లో, వెంకటాపురం మార్కెట్ యార్డులో వేరు వేరు గా వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. వాజేడు, వెంకటాపురం మండలంలలో ఏ ఒక్కరికీ ఇల్లు రాలేదని అన్నారు. పేదవాడి కల సాకారం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు ల చొరవతో ఈ నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. .ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి సూర్య నారాయణ, మండల ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ఎస్టీ కాలనీలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

ములుగు జిల్లా ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్టీ కాలనీలోనీ అంగన్వాడీ సెంటరులో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం చేయించడం,అలాగే ప్రతిరోజూ టైం ప్రకారం పిల్లలను అంగన్వాడీ సెంటర్ కు పంపిస్తున్న తల్లులను సన్మానించడం,జరిగింది. అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ తీయడం,అంగన్వాడి సెంటర్ లో అందిస్తున్న ప్రీస్కూల్ కార్యక్రమాలు,కరదీపిక ల ద్వార పిల్లలకు టైం టేబులు ప్రకారం ప్రీస్కూల్ విద్యను అందిస్తూ,వారికి ఆట, పాటల ద్వారా విద్యను అందిస్తూ రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు నర్సరీ ,ఎల్కేజీ ,యూకేజీ విద్యను అందిస్తున్నట్లు వారికి తెలియచేయడం అందజేశారు. అంగన్వాడీ టీచర్ లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల పేరెంట్స్ , అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలను కాపాడాలి....!!


### బడిబాట కార్యక్రమం నిర్వహించని వారిపై చర్య తీసుకోవాలి

### నిర్లక్ష్యం వహిస్తున్న ఎంఈఓ పై చర్య తీసుకోవాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్




చిట్యాల ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ ప్రభుత్వ పాఠశాల ను కాపాడాలని బడిబాట కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి తిరిగి పిల్లలను చేర్పించి ప్రభుత్వ స్కూల్లో చదివే విధంగా తల్లిదండ్రులకు నచ్చ చెప్పాలని ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది కానీ ఈ పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయుడు ఒక్కరోజు కూడా బడిబాట కార్యక్రమం నిర్వహించిన దాఖలు లేవు ... ఈ పాఠశాల మూతపడే పరిస్థితి ఉంది ఇందులో ఒక విద్యార్థి కూడా వచ్చిన దాఖలు లేవు వచ్చిన ఉపాధ్యాయుడు మాత్రం కూర్చుండి వెళ్ళిపోతున్నాడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ఈ గ్రామానికి సంబంధించినటువంటి పిల్లలు మాత్రం ప్రైవేటు పాఠశాల వైపు మొగ్గు చూపే విధంగా ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యం ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు నచ్చజెప్పి వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు టాటా మ్యాజిక్ ల ద్వారా తీసుకెళ్తున్నారు ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ ఉపాధ్యాయుడే సక్రమంగా రాడు మా పిల్లలు ఏమి చదవాలి అని తల్లిదండ్రులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలో ఉన్నటువంటి మండల అధికారి ఎంఈఓ కనీసం స్పందించిన దాఖలు లేవు ఏ ఒక్క ప్రైవేటు పాఠశాల పైన చర్య తీసుకున్న పరిస్థితులు లేవు విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాల వాళ్ళు అధికఫీజులు తీసుకుంటూ డ్రెస్ కోడ్ పేరుతో బుక్స్ పేరుతో విచ్చలవిడిగా తల్లిదండ్రుల దగ్గర వసూలు చేస్తున్నారని అయినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఎంఈఓపై వెంటనే చర్య తీసుకోవాలని



అంకుషాపూర్ ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని డిమాండ్ చేస్తా ఉన్నాం ప్రైవేటు పాఠశాలల కు టాటా మ్యాజిక్ ద్వారా పిల్లలను తీసుకపోతున్న ప్రైవేటు యజమాన్యంపై చర్యలు తీసుకొని స్కూలు గుర్తింపును రద్దు చేయాలని అన్నారు తక్షణమే బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చి అంకుషాపూర్ ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని లేకపోతే ఆందోళన చేస్తామని తెలియజేస్తున్నాం.

## ఎమ్మార్పీఎస్ చిట్యాల మండల ఇన్చార్జిగా బోలి బాబు మాదిగ నియామకం..!



చిట్యాల ,17 జూన్ (క్రాంతి న్యూస్ ): ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల ఇన్చార్జిగా బోలి బాబు మాదిగను నియమించడం జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ లు పోగు వెంకటేశ్వరరావు మాదిగ, రుద్రారపు రామచంద్ర మాదిగ, సుంచు రాజు మాదిగలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బోలి బాబు మాదిగ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్ర మొగిలి మాదిగ, జిల్లా సీనియర్ మాదిగ, నోముల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉద్యమ వందనాలు తెలియజేస్తూ.. గౌరవ శ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాలను నేను పాటిస్తు రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆదేశాలను వమ్ము చేయకుండా చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలు సందర్శించి..గ్రామ కమిటీల పునర్మానం చేపట్టి..గ్రామ గ్రామాన జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ జెండా పండుగను విజయవంతంగా జరిగేలా కృషి చేస్తానన్నారు.

## అట్టహాసంగా సురక్షా ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ 4 వ వార్షికోత్సవం

### ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజా రత్నం కొల్లూరి వెల్లడి

వరంగల్,17 జూన్ (క్రాంతి న్యూస్ ): హనుమకొండ బాల సముద్రం లోనిసురక్షా ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఆఫీసు నందు మంగళవారం 4 వ వార్షికోత్సవ వేడుకలను కంపెనీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి,ఎండీ వినూతన్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుమార్ అదేశానుసారం హనుమకొండ బ్రాంచ్ డైరెక్టర్ మర్రి వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ డైరెక్టర్ కొల్లూరి రాజారత్నం ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీనియర్ మార్కెటింగ్ లీడర్లు ఆరోగ్యం,అసోసియేట్స్ మిత్రులు డికెన్,మంద ప్రశాంత్,శ్రీనివాస్,సీతారాజ్ కుమార్,సత్యనారాయణ, రమ,హసీనా,చేరాలు, విక్రమ్,అడ్మిన్ స్టాఫ్ సారిక,అనూష,తదితరులు పాల్గొన్నారు.



# పాయాను తరచూ తింటే ఎన్ని లాభాలో కానీ వారు మాత్రం తినకూడదు

హెల్త్ న్యూస్ ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ):చల్లని వాతావరణంలో వేడి వేడి పాయా తింటే వచ్చే మజానే వేరుగా ఉంటుంది కదా. పాయాను చాలా మంది రోటీలతో తింటారు. బ్రెడ్‌తో కూడా తినవచ్చు. కొందరు అన్నంతో తింటారు. ఎలా తిన్నా కూడా పాయా మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. పాయా సూప్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాయా సూప్‌ను తీసుకోవడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా ఇందులో కొల్లాజెన్ ఉంటుంది. ఇది వండిన తరువాత గెలాటిన్‌లా మారుతుంది. ఈ క్రమంలో గెలాటిన్ మన శరీరానికి ఉపయోగపడే అనేక అమైనో ఆమ్లాలను కలిగి ఉంటుంది. అమైనో ఆమ్లాలు మనకు శక్తిని అందిస్తాయి. కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. కనుక పాయాను తింటే శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు.

ఎముకల ఆరోగ్యానికి..

పాయాలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇందులో విటమిన్లు ఎ, కె, పలు రకాల బి విటమిన్లు, విటమిన్ ఇ కూడా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పాయాను తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో అనేక రకాల జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. పాయాను తింటే ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు పాయాను తింటే మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.



ఆర్థరైటిస్ నొప్పులు తగ్గుతాయి. కీళ్లలో అరిగిన గుజ్జు తిరిగి ఉత్పత్తి అవుతుంది. దీంతో కీళ్లు మళ్లీ యథావిధిగా పనిచేస్తాయి. నొప్పులు తగ్గుతాయి.

జీర్ణ వ్యవస్థకు..

పాయాను తరచూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పాయా వల్ల మన శరీరంలోకి విడుదలయ్యే గెలాటిన్ జీర్ణ వ్యవస్థలో పలు అమైనో ఆమ్లాలను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. గ్లూటామైన్, గ్లైసీన్ అనే అమైనో ఆమ్లాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణాశయ గోడలను ఆరోగ్యంగా ఉంచుతాయి. పాయాను తరచూ తింటే అల్సర్, ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ సరిగ్గా ఉంటుంది. పాయాలో అనేక అమైనో ఆమ్లాలతోపాటు జింక్, ఐరన్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో శరీరం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. వ్యాధుల నుంచి త్వరగా కోలుకునేలా చేస్తుంది.

వీరు తినకూడదు..

పాయా ఉత్పత్తి చేసే కొల్లాజెన్, జెలటిన్ వల్ల చర్మ ముడతలు పడకుండా దృఢంగా ఉంటుంది. అందువల్ల పాయాను తరచూ తింటుంటే చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. కండరాల నిర్మాణానికి కూడా పాయా ఎంతగానో దోహదం చేస్తుంది. పాయాను తింటుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు తగ్గుతాయి. పాయా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొన్ని రకాల వ్యాధులు ఉన్నవారు దీన్ని తినకూడదు. కిడ్నీ వ్యాధులు ఉన్నవారు, శరీరంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు, గౌట్ సమస్యతో బాధపడుతున్నవారు, సోడియం స్థాయిలు అధికంగా ఉన్నవారు పాయాను తినకూడదు.

# పాలకూర జ్యూస్‌ను తాగుతున్నారా..?

## అయితే ఈ జాగ్రత్తలను పాటించాల్సిందే..!

హెల్త్ న్యూస్ ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): పాలకూర మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. పాలకూరతో చేసే వంటలను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. దీంతో అనేక కూరలు, ఇతర వంటకాలను చేయవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే పాలకూరను తరచూ తినాలని పోషకాహార నిపుణులు కూడా చెబుతుంటారు. పాలకూరలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని పోషకాలకు నెలవుగా అభివర్ణిస్తుంటారు.



పాలకూరను రోజూ తినడం కన్నా జ్యూస్ చేసి తాగితే మేలు అని చాలా మంది బావిస్తుంటారు. ఉదయం పరగడుపునే దీని జ్యూస్‌ను తాగుతుంటారు కూడా. అయితే పాలకూర జ్యూస్‌ను రోజూ తాగే వారు కొన్ని జాగ్రత్తలను తప్పక పాటించాలని, లేకపోతే లాభం కలగకపోగా నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక ఆ జాగ్రత్తలు ఏమిటంటే..

రోజుకు ఎంత తాగాలి..?

పాలకూర జ్యూస్‌ను రోజుకు 120 నుంచి 240 ఎంఎల్ మోతాదులోనే తాగాలని, అంతకు మించి తాగకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలకూర జ్యూస్‌ను వారంలో 3 లేదా 4 సార్లు తాగితే చాలు, రోజూ తాగాల్సిన పనిలేదని వారు అంటున్నారు. కేవలం పాలకూర జ్యూస్‌ను మాత్రమే కాకుండా దాంతోపాటు ఇతర పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకుంటే సమతుల ఆహారం లభిస్తుందని వారు అంటున్నారు. అయితే పాలకూర జ్యూస్‌ను ఎప్పుడూ ఒక పోషక పదార్థంగా భావించాలి తప్ప తినే ఆహారానికి బదులుగా కేవలం ఈ జ్యూస్‌ను మాత్రమే తాగి ఉండకూడదని అంటున్నారు. ఇతర ఆహారాలను కూడా తినాలని వారు సూచిస్తున్నారు.

విటమిన్ సి అందేలా..

పాలకూర జ్యూస్‌తోపాటు విటమిన్ సి లభించేలా చూసుకోవాలి. దీంతో పాలకూరలో ఉండే ఐరన్‌ను శరీరం ఎక్కువగా శోషించుకుంటుంది. అందుకు గాను పాలకూర జ్యూస్‌లో కొద్దిగా నిమ్మ లేదా నారింజ రసం కలిపి తాగాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ సమృద్ధిగా లభించి రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. పాలకూర జ్యూస్‌ను నేరుగా తాగితే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది. కనుక అందులో కొద్దిగా ఏదైనా ఇతర పండ్ల రసం లేదా నీరు కలిపి తాగితే మంచిది. పాలకూర జ్యూస్‌ను తాగడం కొత్తగా మొదలు పెట్టేవారు ముందు చిన్న మొత్తంలో తాగడం మంచిది. తరువాత ఎక్కువ పరిమాణం పెంచవచ్చు. లేదంటే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది.

వీరు తాగకూడదు..


కిడ్నీ స్టోన్లు ఉన్నవారు లేదా మూత్రాశయం, కిడ్నీ సమస్యలు ఉన్నవారు పాలకూర జ్యూస్‌ను తాగకూడదు, పాలకూరను కూడా తినకూడదు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు కూడా ఈ జ్యూస్‌ను తాగకూడదు. కొందరికి ఫుడ్ అలర్జీలు ఉంటాయి. అలాంటి వారు డాక్టర్ సూచన మేరకు పాలకూర జ్యూస్‌ను తాగాల్సి ఉంటుంది. పాలకూర జ్యూస్‌ను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, క్యాన్సర్ కణాల పెరుగుదల ఆగిపోతుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

# తాటి కల్లుతో

## ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో ...



హెల్త్ న్యూస్ ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): తాడిచెట్ల నుంచి తీసే తాటి కల్లు ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుంది. ఈ తాటి కల్లు తాగితే శరీరానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.అప్పుడే చెట్టు నుంచి తీసిన తాటికల్లు తాగితే అందులో ఉన్న సూక్ష్మజీవి మానవుని కడుపులో ఉన్న క్యాన్సర్ కారక సూక్ష్మజీవిని నాశనం చేస్తుంది.తాటిచెట్టు ప్రసాదించే కల్లు మానవ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది, ఇందులో ఖనిజ లవణాలు, విటమిన్‌లు సమృద్ధిగా ఉంటాయి.మసాలా, మాంసాహారాలు, జంక్ ఫుడ్స్ వంటి ఆహారపు అలవాట్లతో అస్తవ్యస్తమైన మానవ జీర్ణ వ్యవస్థను ఈ తాటికల్లు బాగుచేస్తుంది.ఉదయాన్నే పరగడుపున స్వచ్ఛమైన తాటికల్లు తాగితే శరీరానికి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు కారణం అయ్యే వైరస్‌కు తాటికల్లు యాంటిబయాటిక్‌గా పనిచేస్తుంది.ఆటలమ్మ, మీజిల్స్ వంటివి వచ్చినప్పుడు తాటికల్లు తాగితే శరీరం చలువ చేస్తుందని చెబుతారు.తాడిచెట్ల నుంచి కల్లు తీశాక కొన్ని గంటలు అలాగే ఉంచితే పులిసిపోయి ఆల్కహాల్‌గా మారిపోతుంది, దాన్ని తాగితే ఆరోగ్యానికి హానికరం.అందుచేత చెట్టు నుంచి అప్పుడే తీసిన కల్లునే తాగాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. కొంతమంది కల్లులో క్యాల్షియం హైడ్రాక్సైడ్ అనే రసాయన్ని కలుపుతారు. ఇది శరీరంపై చెడు ప్రభావం కలుగుతుంది.



# క్రీడలు





## డబ్ల్యూటీసీ 2023-25 అత్యుత్తమ జట్టు ఇదే.. ఛాంపియన్ జట్టు నుంచి ఒక్కరికే అవకాశం

స్పోర్ట్స్ న్యూస్ ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ):9 జట్లతో రెండేళ్ల పాటు సాగిన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్ మే 14న ముగిసింది. ఈ సైకిల్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా ఫైనల్స్‌కు చేరాయి. లార్డ్స్ వేదికగా జరిగిన టైటిల్ పోరులో సౌతాఫ్రికా డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాకు షాకిచ్చి విజేతగా అవతరించింది.



తద్వారా సౌతాఫ్రికా 27 తర్వాత తొలి ఐసీసీ టైటిల్ సాధించింది. ఈ టైటిల్ సౌతాఫ్రికాకు తొలి ప్రపంచ టైటిల్. 1998లో ఆ జట్టు గ్రేమ్ స్మిత్ నేతృత్వంలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గింది. తాజాగా ముగిసిన సైకిల్‌లో సౌతాఫ్రికా విజేతగా ఆవిర్భవించడంతో డబ్ల్యూటీసీ ప్రారంభమైన సీజన్ నుంచి వరుసగా మూడు సీజన్లలో మూడు కొత్త ఛాంపియన్ జట్లు అవతరించినట్లైంది.

అరంగేట్రం ఎడిషన్ ఫైనల్లో (2019-21) న్యూజిలాండ్ భారత్‌ను ఓడించి విజేతగా నిలువగా.. రెండో ఎడిషన్ ఫైనల్లో (2021-23) ఆస్ట్రేలియా భారత్‌ను ఓడించి విజేతగా అవతరించింది. తాజాగా జరిగిన మూడో ఎడిషన్‌లో (2023-25) సౌతాఫ్రికా ఆసీస్‌ను చిత్తు చేసి టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను చేజిక్కించుకుంది. తొలి రెండు ఎడిషన్లలో ఫైనల్స్‌కు చేరిన భారత్ తాజాగా ముగిసిన సీజన్‌లో మూడో స్థానంతో సరిపెట్టుకుంది.

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 ముగిసిన నేపథ్యంలో ఈ ఎడిషన్ అత్యుత్తమ జట్టు ఇదే అంటూ సోషల్‌మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతుంది. గత ఎడిషన్‌లో అత్యుత్తమ ప్రదర్శలు చేసిన ఆటగాళ్లను ఈ జట్టుకు ఎంపిక చేసినట్లు తెలుస్తుంది. డబ్ల్యూటీసీ టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్‌కు కెప్టెన్‌గా ఆసీస్ సారథి పాట్ కమిన్స్ ఎంపికయ్యాడు. ఈ జట్టులో టీమిండియా, ఆసీస్ నుంచి తలో ముగ్గురు, ఇంగ్లండ్ నుంచి ఇద్దరు, న్యూజిలాండ్, శ్రీలంక, సౌతాఫ్రికా నుంచి ఒక్కొక్కరు చోటు దక్కించుకున్నారు.

ఈ జట్టు ఓపెనర్లుగా టీమిండియా యువ ఆటగాడు యశస్వి జైస్వాల్, ఇంగ్లండ్ ఆటగాడు బెన్ డకెట్ ఎంపికయ్యారు. వన్‌డౌన్‌లో రూట్, నాలుగో స్థానంలో విలియమ్సన్, ఐదో ప్లేస్‌లో కమిందు మెండిస్ అవకాశాలు దక్కించుకున్నారు. వికెట్‌కీపర్‌గా అలెక్స్ క్యారీ, ఆల్‌రౌండర్ కోటాలో రవీంద్ర జడేజా, పేసర్లుగా కమిన్స్, రబాడ, బుమ్రా, స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా నాథన్ లయోన్ ఎంపికయ్యారు.

ఛాంపియన్ జట్టు సౌతాఫ్రికా నుంచి ఈ జట్టుకు కేవలం ఒక్కరు మాత్రమే (రబాడ) ఎంపికయ్యారు. ఫాబ్ ఫోర్‌లో ముఖ్యుడైన విరాట్ కోహ్లి ఇటీవలే టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించడంతో అతనికి చోటు దక్కలేదు. ఆశ్చర్యకరంగా ఫాబ్ ఫోర్‌లోని మరో ఆటగాడు స్టీవ్ స్మిత్‌కు కూడా ఈ జట్టులో చోటు దక్కలేదు.

ఈ జట్టులో చోటు దక్కని మరికొంత మంది అర్హులు కూడా ఉన్నారు. ఇంగ్లండ్‌కు చెందిన హ్యారీ బ్రూక్, ఆసీస్ స్పీడ్ గన్ మిచెల్ స్టార్క్, టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య కూడా ఈ జట్టులో చోటు దక్కించుకునేందుకు అర్హులే.

డబ్ల్యూటీసీ 2023-25 టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్..

యశస్వి జైస్వాల్, బెన్ డకెట్, జో రూట్, కేన్ విలియమ్సన్, కమిందు మెండిస్, అలెక్స్ క్యారీ (వికెట్‌కీపర్), రవీంద్ర జడేజా, పాట్ కమిన్స్ (కెప్టెన్), కగిసో రబాడ, జస్ప్రీత్ బుమ్రా, నాథన్ లయోన్

## 4 రోజుల టెస్టుకు ఐసీసీ రెఢీ.. 3 దేశాలకు మినహాయింపు !

స్పోర్ట్స్ న్యూస్ ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సైకిల్ ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే



2027-29 సిరీస్ కోసం ఐసీసీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చిన్న దేశాలకు టెస్టు మ్యాచ్‌లను నాలుగు రోజులే నిర్వహించాలన్న నిర్ణయాన్ని ఐసీసీ తీసుకున్నట్లు ఓ నివేదిక ద్వారా తెలుస్తోంది. అయితే ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లకు ఆ మినహాయింపు ఇచ్చినట్లు కూడా రిపోర్టుల్లో వెల్లడించారు. లార్డ్స్‌లో కొన్ని రోజుల క్రితం డబ్ల్యూటీసీ ఫైనల్ జరిగిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఐసీసీ చైర్మెన్ జే షా దీనిపై చర్చించినట్లు తెలుస్తోంది. 4 రోజుల టెస్టు మ్యాచ్‌లకు ఆయన మద్దతు ఇచ్చినట్లు రిపోర్టుల్లో తెలిపారు. 2027-29 సైకిల్‌కు ఆ విధానాన్ని మంజూరీ చేసినట్లు వెల్లడైంది.

2017లోనే ద్వైపాక్షికంగా నిర్వహించే సిరీస్‌లకు నాలుగు రోజుల టెస్టుకు ఐసీసీ అనుమతి ఇచ్చింది. గత నెలలో ఇంగ్లండ్, జింబాబ్వే మధ్య నాలుగు రోజుల టెస్టు జరిగింది. ఐర్లాండ్‌తోనూ 2019, 2023లో 4 డే టెస్టులు ఇంగ్లండ్ ఆడింది. సంప్రదాయకరమైన 5 రోజుల టెస్టును నిర్వహించేందుకు చాలా దేశాలు నిర్లిప్తంగా ఉన్నాయని, అయితే 4 రోజుల టెస్టులను నిర్వహించడం వల్ల.. మూడు టెస్టుల సిరీస్‌ను కేవలం మూడు వారాల్లోనే పూర్తి చేయవచ్చు అని రిపోర్టుల్లో వెల్లడించినట్లు తెలుస్తోంది. 4 రోజుల మ్యాచ్‌ల్లో ఓవర్లను 98కి పెంచాలని భావిస్తున్నారు.

2025-27 వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌ను 5 రోజుల ఫార్మాట్‌లోనే ముగించనున్నారు. మంగళవారం శ్రీలంక, బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌తో ఈ కొత్త సైకిల్ ప్రారంభం అవుతోంది. 2025-27 సైకిల్‌లో మొత్తం 27 టెస్టు మ్యాచ్ సిరీస్‌లు ఉంటాయి. దీంట్లో 17 సిరీస్‌లు రెండేసి మ్యాచ్‌ల ఉంటాయి. మరో ఆరు సిరీస్‌ల్లో మూడేసి మ్యాచ్‌లు జరుగుతాయి. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, ఇండియా మధ్య మాత్రం అన్ని 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లు జరుగుతాయని రిపోర్టుల్లో తెలిపారు.

## జెర్సీ మారితేనే లక్ మారుతుంది'.. రాయల్స్‌కు శాంసన్ గుడ్ బై చెప్పేశాడా..!



స్పోర్ట్స్ న్యూస్ ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): ఐపీఎల్‌లో మెరుపు ఇన్నింగ్స్‌లతో అలరించే సంజూ శాంసన్ తన సారథ్యంలో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ట్రోఫీ అందించాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు సంజూ. కానీ, అతడి కల నిజం కావడం లేదు. దాంతో.. జెర్సీ మారిస్తేనే లక్ మారుతుందని భావిస్తున్నాడు. ఇన్నాళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాజస్థాన్ జట్టును వీడేందుకు సిద్ధమవుతున్నాడు. ఈమధ్య అతడు ఇన్‌స్టాగ్రామ్‌లో పెడుతున్న పోస్ట్‌లు అందుకు బలం చేకూరుస్తున్నాయి. ఇంతకూ సంజూ ఏ ఫ్రాంఛైజీ గూటికి చేరనున్నాడో తెలుసా.. చెన్నై సూపర్ కింగ్స్. ఇంటర్నెట్‌లో 'సంజూ రిలీజ్డ్.. సీఎస్కే రెడీ' అంటూ ధోనీ, శాంసన్ నవ్వుతూ ఉన్న పోస్ట్‌లు వైరలవుతున్నాయి. ఆ పోస్ట్‌లు చూసినవాళ్లంతా శాంసన్.. సీఎస్కే ఫ్రాంఛైజీకి ఆడడం ఖాయం అని మస్త్ ఖుషీ అవుతున్నారు.

## ఏఎఫ్‌సీ ఏషియన్ టోర్నీకి సౌమ్య



స్పోర్ట్స్ న్యూస్ ,17 జూన్ ( క్రాంతి న్యూస్ ): ఏఎఫ్‌సీ మహిళల ఏషియన్ కప్ ఆస్ట్రేలియా 2026 క్వాలిఫయర్స్ టోర్నీకి భారత జట్టును ఎంపిక చేశారు. సోమవారం 24 మందితో ప్రకటించిన భారత జట్టులో తెలంగాణ యువ ఫుట్‌బాలర్ గుగులోతు సౌమ్య చోటు దక్కించుకుంది. ఇటీవలే ఏఐఎఫ్ఎఫ్ అత్యుత్తమ ఫుట్‌బాలర్ అవార్డు అందుకున్న సౌమ్య.. టీమ్‌ఇండియాకు కీలకంగా వ్యవహరించనుంది. ఫార్వర్డ్‌గా సౌమ్య సేవలను ఉపయోగించేందుకు భారత ఫుట్‌బాల్ జట్టు సిద్ధమైంది. క్రిస్పిన్ ఛెత్రి చీఫ్ కోచ్‌గా వ్యవహరించనుండగా, ప్రియ, నివేత రామాదాస్ సహాయక కోచ్‌లుగా ఎంపికయ్యారు.



# పది గంటలు పనిచేయటం అసాధ్యమేమీ కాదు



సినిమా ఇండస్ట్రీలో సుదీర్ఘ పనిగంటలు.. వృత్తి, వ్యక్తిగత జీవితాల మధ్య సమన్వయంపై నటి జెనీలియా స్పందించారు. రోజుకు 10 గంటలు పనిచేయటం కాస్త కష్టమే కానీ, అసాధ్యమైతే కాదన్నారు. ఆమిర్‌ఖాన్‌తో కలిసి ఆమె నటించిన తాజా చిత్రం 'సితారే జమీన్ పర్'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పని గంటలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "ఎక్కువ సమయం పనిచేయటం ఎవరికైనా కష్టమే. కానీ, అసాధ్యమైతే కాదు. నేను రోజుకు 10 గంటలు పనిచేస్తా. కొన్నిసార్లు 'మరి కాసేపు ఉండగలరా' అని దర్శకుడు అడుగుతారు. అలాంటప్పుడు 12 గంటల పాటు పనిచేయాల్సి వస్తుంది. అది సరైనదేనని నా అభిప్రాయం. అయితే, అందుకు తగిన విధంగా మనం సర్దుబాటు చేసుకోవాలి. ఒకట్రెండు రోజులు సమయానికి మించి పనిచేయాల్సి రావచ్చు. అక్కడ మన అవసరం ఉందని అర్థం చేసుకుని ఆ పనిని పూర్తి చేయాలి" అని జెనీలియా అభిప్రాయపడ్డారు.ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'స్పిరిట్'. ఈ మూవీలో కథానాయికగా దీపిక పదుకొణెను సంప్రదించారని బాలీవుడ్ టాక్. అయితే, పని గంటల విషయంలో ఆమె షరతులు పెట్టడంతో సందీప్ ఆమె స్థానంలో త్రిప్తి ద్రిమ్రీని ఎంపిక చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే సందీప్ చేసిన పోస్ట్ సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అయింది. దీనిపై దీపిక కూడా స్పందించలేదు. మణిరత్నం, అజయ్ దేవ్‌గణ్, నేహా ధూపియా తదితర నటులు మాత్రం దీపిక నిర్ణయానికి మద్దతుగా తమ గళాన్ని వినిపించారు. ఇప్పుడు జెనీలియా సుదీర్ఘ పని గంటలకు తన ఓటు వేశారు.


## 'జన నాయగన్'ను ముగించిన పూజ

జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస అవకాశాలను అందుకుంటూ ప్రేక్షకుల్ని మెప్పిస్తోంది కథానాయిక పూజా హెగ్డే . త్వరలో 'జన నాయగన్'తో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోందామె. పూజ, తమిళ కథానాయకుడు విజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. మమితా బైజు, బాబీ దేవోల్, ప్రియమణి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేసుకున్నట్లు సామాజిక మాధ్యమాల వేదికగా తెలిపింది పూజ. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతోన్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కానుందీ చిత్రం.

## నేను శైలజ దర్శకుడితో రవితేజ కొత్త సినిమా

మాస్ హీరో రవితేజ ఒకవైపు మాస్ జాతర సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరోవైపు తన కొత్త సినిమాను పట్టాలెక్కించాడు. రవితేజ 76వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తుండగా.. ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి SLV సినిమాస్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు.

హైదరాబాద్‌లో వేసిన ప్రత్యేక సెట్‌లో ఈ సినిమా షూటింగ్ నేడు మొదలైంది. రవితేజతో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమా పూర్తిస్థాయి కుటుంబ వినోదాత్మక చిత్రంగా ఉంటుందని, రవితేజ తన మార్క్ కామెడీ టైమింగ్, మాస్ అప్పీల్‌తో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ సినిమా కోసం రవితేజ సరికొత్త మేకోవర్‌తో కనిపించనున్నారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, ఏ. ఎస్. ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్ అందిస్తున్నారు. 2026 సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం రవితేజ "మాస్ జాతర" అనే మరో సినిమాలో కూడా నటిస్తున్నారు, ఇది ఆగస్టు 27న విడుదల కానుంది.



## అందుకే ధనుష్ విషయంలో టెన్షన్ పడేవాడిని: శేఖర్ కమ్ముల

నటుడు ధనుష్ దర్శకుడు కూడా కావడంతో ఒకవేళ మరో టేక్ తీసుకోవాల్సి వచ్చినా, మరేదైనా సూచన చేసినా ఆయన ఏమంటారోనన్న టెన్షన్ షూటింగ్‌కు ముందు ఉండేదని డైరెక్టర్ శేఖర్ కమ్ముల అన్నారు. కానీ, సింగిల్ టేక్‌లోనే ధనుష్ పూర్తి చేశారని తెలిపారు. డైరెక్టర్‌తోపాటు లిరిసిస్ట్, సింగర్.. ఇలా ధనుష్ మల్టీటాలెంటెడ్ అని కొనియాడారు. 'కుబేర' ప్రమోషన్స్‌లో భాగంగా హీరో నాగార్జున తో కలిసి పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో శేఖర్ ఈ విషయాలు పంచుకున్నారు. ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రల్లో శేఖర్ కమ్ముల తెరకెక్కించిన చిత్రమిది. ఈ నెల 20న విడుదల కానుంది.

### స్టోరీకి తగ్గట్టే బడ్జెట్: శేఖర్ కమ్ముల

"నాగార్జున, ధనుష్, రష్మిక, జిమ్ షర్బ్.. ఇంతమంది స్టార్స్‌తో కలిసి పని చేయడం నాకు ఇదే తొలిసారి. ధనుష్ సింగిల్ టేక్ యాక్టర్. నాగార్జునతో నాకు పరిచయం ఉంది కాబట్టి ఎలాంటి ఫార్మాలిటీస్ లేకుండా షూటింగ్ చేశాను. జిమ్ ఇంగ్లిష్‌లోనే మాట్లాడగలడు. అయినా తొలి సన్నివేశంలోనే తెలుగు, తమిళ్‌లో సంభాషణలు అనర్గళంగా చెప్పి, ఆశ్చర్యానికి గురిచేశాడు. ఈ సినిమాలో రష్మిక ప్రత్యేకమైన పాత్ర పోషించింది. ఈ కాంబినేషన్ సెట్‌కావడం ఆనందంగా ఉంది. పాత్రల డిమాండ్ మేరకు ఈ యాక్టర్స్‌ని ఎంపిక చేశా. కుబేర' కథాలోచన రావడమే అదృష్టంగా భావిస్తున్నా. ముంబయి చుట్టూ తిరిగే కథ ఇది. స్టోరీకి తగ్గట్టే భారీ బడ్జెట్‌తో రూపొందించాం" అని శేఖర్ కమ్ముల పేర్కొన్నారు.



Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com